# కొవిడ్-19 వ్యాక్సినేషన్ తరువాత మయోకార్డిటిస్ తల్లిదండ్రులు మరియు యువకులు ఏమి తెలుసుకోవాలి

Vaccinate WA
CovidVaccineWA.org

## మయోకార్డిటిస్ అంటే ఏమిటి?

మయోకార్డిటిస్ (మరియు పెరికార్డిటిస్) గుండెలో లేదా చుట్టుపక్కల వాపును వివరించడానికి ఉపయోగించేవి సాధారణ లక్షణాల్లో ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉండటం, మరియు మీ గుండె బాగా వేగంగా కొట్టుకుంటున్న భావన సహా ఉంటాయి. శరీర రోగనిరోధక వ్యవస్థ వైరస్‌వంటి సంక్రామ్యతకు ప్రతిస్పందనలో తరచుగా ఈ వాపును కలిగించవచ్చు.

## మయోకార్డిటిస్ అంత సాధారణమైనది కాదు మరియు అరుదుగా ప్రాణాంతకమైనది

అమెరికాలోని ప్రతి సంవత్సరం 200,000 కంటే తక్కువ మయోకార్డిటిస్ కేసులు ఉన్నాయి, వీటిలో 2% కంటే తక్కువ ప్రాణాంతకమైనవి ఉంటాయి. అమెరికాలో కొవిడ్-19 వ్యాక్సినేషన్ వల్ల కలిగినట్లుగా నిర్ధారించబడ్డ మయోకార్డిటిస్ వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదు

- ఇది అంటువ్యాధినా అని తెలియదు
- చాలా కేసులు చాలా తేలికగా ఉంటాయి
- చికిత్స సాధారణంగా చాలా తక్కువగా, రోగలక్షణాలపై దృష్టి సారించేలా ఉంటుంది

## కొవిడ్-19 వ్యాక్సిన్‌తో సంబంధం ఉన్నదా?

బహుశా. వ్యాక్సినేషన్ తరువాత దాదాపుగా అరుదుగా ఉంటుంది, కానీ ఇది జరగవచ్చు. వ్యాక్సినేషన్ వేయించుకోనివారిలో కూడా మయోకార్డిటిస్ వస్తుంది.

దీనిని తోసిపుచ్చలేం కనుక, Centers for Disease Control and Prevention (CDC, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్) సేఫ్టీ ప్యానెల్ మయోకార్డిటిస్ మరియు పెరికార్డిటిస్ మరియు mRNA కొవిడ్-19 వ్యాక్సిన్‌ల(Moderna మరియు Pfizer-BioNTech ద్వారా తయారు చేయబడింది) మధ్య "సంభావ్య అనుబంధం" ఉందని నిర్ధారించింది.

## వ్యాక్సినేషన్ తరువాత నేను ఎటువంటి సూచనలు మరియు లక్షణాల గురించి తెలుసుకోవాలి

కౌమారులు మరియు 30 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉండే యువకుల్లో కేసులు ఎక్కువగా వస్తాయి. లక్షణాలు రెండో మోతాదు తరువాత మరింత సాధారణంగా కనిపిస్తాయి.

వ్యాక్సిన్ వేయించుకున్న తరువాత, మరిముఖ్యంగా వ్యాక్సినేషన్ మొదటివారంలో ఈ లక్షణాలు ఏవైనా వారిలో అభివృద్ధి చెందినట్లయితే, ఇటీవల వ్యాక్సిన్ వేయించుకున్నవారు వైద్య సాయం పొందాలని CDC సిఫారసు చేస్తోంది

- ఛాతీ నొప్పి
- ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది కలగడం
- వేగంగా గుండె కొట్టుకోవడం, గుండెల్లో దడ, గుండెల్లో భారంగా కొట్టుకునే భావన

ఇవి సంభవించే అవకాశం చాలా తక్కువ. అయినా, మీకు ఈ లక్షణాలు ఏవైనా ఉంటే వెంటనే వైద్య సహాయం పొందండి.

కోవిడ్-19 వ్యాక్సిన్‌ను వేయించుకున్న మొదటి వారంలో జ్వరం, తలనొప్పి, అలసట, కీళ్ళ/కండరాల నొప్పిసహా **స్వల్పం నుంచి మధ్యస్తం వరకు లక్షణాలు ఉండటం సామాన్యమేననే విషయాన్ని గుర్తుంచుకోండి**. ఈ సైడ్ ఎఫెక్ట్స్ సాధారణంగా వ్యాక్సిన్ వేయించుకున్న మూడు రోజులలోపుగా మొదలై కేవలం కొద్ది రోజులే ఉంటాయి.

## వ్యాక్సిన్ ఇప్పటికీ అత్యుత్తమ ఎంపిక

మయోకార్డిటిస్ తక్కువ ప్రమాదాన్ని వ్యాక్సిన్‌ల బలమైన ప్రయోజనాలు అధిగమించాయి. మరణం మరియు వ్యాధిని నిరోధించడంలో వ్యాక్సిన్ చాలా సమర్ధవంతమైనది మరియు కొత్త, అత్యంత ప్రమాదకరమైన వేరియెంట్ వైరస్‌లకు విరుద్ధంగా రక్షణను చేరుస్తుంది.

Washington State Department of Health

DOH 348-835 August 2021 Telugu
ఈ డాక్యుమెంట్‌ను మరో ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127కు కాల్ చేయండి. బధిరులు లేదా వినటం కష్టం అయ్యే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ చేయండి.